నవభూమి
జిల్లా అనుబంధం
04 జనవరి,2025 శనివారం | పేజీలు:9
www.epaper.navabhoomi.in

## బీజేపీ జిల్లా అధ్యక్ష రేసులో జర్నలిస్ట్

# మాజీ నేత వాల్మీకి అంబన్న

- అధ్యక్ష బరిలో 12 మంది నేతలు
- ఉమ్మడి కర్నూలు జిల్లాలో పాత్రికేయుడిగా సుపరిచితులు
- అనతి కాలంలోనే అధ్యక్ష స్థానం దాకా అడుగులు
- భాజాపాకు సరైన రేసు గుర్రం
- సామర్థ్యమే బలం...తెలివి తేటలే మూలధనం
- ఉమ్మడి జిల్లాలో అభిమాన గణం
- అంబన్నది అదృష్ట జాతకం.గెలిచినా, ఓడినా అదృష్టం



**ఆదోని, జనవరి04(నవభూమి న్యూస్):** ఆయన అడుగులు అందరికీ చిక్కవు. ఆయన వేసే ఎత్తులు ఎవరికీ అర్ధం కావు. వ్యూహా రచనలో ఆయనది అంత చిక్కని నైజం.రాబోయే ప్రమాదాన్ని సైతం పసి గట్టగలిగే నేర్పరి తనం. ఆయన కలం కదిలిస్తే కటిక చీకటిలో దీపం వెలుగులు నింపే పాత్రికేయ దిగ్గజం. ఎదుటి వ్యక్తిని యిట్టే ఆకట్టుకునే మంచి మాటకారి. సుధీర్ఘ కాలం పాత్రికేయ వృత్తిలో పని చేసిన విలేకరి..ఉమ్మడి కర్నూలు జిల్లా జర్నలిస్ట్స్ యూనియన్ లో ప్రత్యక్ష ఎన్నికల ద్వారా జిల్లా అధ్యక్షులుగా గెలిచి చరిత్రను తిరగరాసిన ధీశాలి ఈ వాల్మీకి అంబన్న.ఎక్కడ, ఏ రంగం లో ఉన్నా అంచలంచలుగా ఎదగడం ఈయనకు వెన్నతో పెట్టిన విద్య. ఆలూరు నుంచే విలేకరి వృత్తిని ఆరంభించి కర్నూలు దాక ఎదిగారు. మళ్లీ రాజకీయ రంగ ప్రవేశం కూడా ఆలూరు నుండే ప్రారంభించారు.అనతి కాలం లోనే కర్నూలు జిల్లా బీజేపీ అధ్యక్ష పదివి రేసుకు దూసుకొచ్చారు.కర్నూలు భాజాపా కోటపై అంబన్న కాషాయపు జండా ఎగుర వేయాలంటే కొద్ది రోజులు ఆగాల్సిందే...

## సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో

# కూటమి ప్రభుత్వం వైఫల్యం



## జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం జనవరి 04 నవభూమి** ఉరవకొండ నియోజకవర్గం ఉరవకొండ మండల కేంద్రంలోని వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల సమావేశంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ పాలనలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ప్రధాన అజండా ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి అని తెలియజేసారు. కూటమి పభుత్వం సూపర్ సిక్స్ అనే మానిఫెస్టో తో గెలుపొంది, నేడు ఆ సూపర్ సిక్స్ లోని తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు, రైతు భరోసా వంటి ఏ హామీని ప్రజలకు అందించకుండా పాలనా సాగిస్తున్నారని, ఈ నిర్లక్ష్య ధోరణిని ప్రశ్నించడానికి వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ తరపున స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అందరూ ప్రజా పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు. రానున్నరోజుల్లో ప్రజా క్షేత్రంలో మరింతగా ప్రజలతో మమేకమై ప్రజల తరపున ప్రతి ఒక్కరు నిలబడాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ నియోజక వర్గ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త విశ్వేశ్వర రెడ్డి వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ అధ్యక్షులు, నియోజక వర్గ జడ్.పి.టి.సి లు, యం.పి.పి.లు, యం.పి.టి.,సి లు,సర్పంచులువై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన చోదకులు

# హెల్మెట్ ధరించాలి

## పట్టణ సీఐ అహ్మద్ జానీ

**బాపట్ల – నవభూమి :** ద్విచక్ర వాహన చోదకులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని దాని వలన రోడ్డు ప్రమాదాల నుంచి అమూల్యమైన ప్రాణాలు కాపాడుకోవచ్చని బాపట్ల పట్టణ సీఐ అహ్మద్ జానీ పేర్కొన్నారు.పట్టణంలోని ప్రధాన ప్రాంతాలలో వాహన చోదకులు హెల్మెట్ ధరించాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించండి సురక్షితంగా మీ గమ్యాలకి చేరాలన్నారు. తలకు హెల్మెట్ ధరించకుండా వాహనాన్ని నడిపి ప్రమాదాల బారిన పడి ప్రాణాలపైకి తెచ్చుకోవద్దన్నారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమన్నారు. ప్రమాద జరిగిన సమయంలో కేవలం హెల్మెట్ లేని కారణంగా ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు.నిర్లక్ష్యం వహించకుండా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో హెల్మెట్ ధరించాలన్నారు.పట్టణ సీఐ అహ్మద్ జానీ,ఎస్సై విజయ్ కుమార్ వాహనదారులకు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు.హెల్మెట్‌లు తలకు రక్షణ కవచంగా పనిచేస్తాయని,తలకు తీవ్రమైన గాయాలు,మరణాల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తాయని పేర్కొన్నారు.



# ఎన్టీటిపిఎస్ కాలుష్య నివారణకు ఐక్యతగా కృషిచేద్దాం



## ప్రతి విద్యార్థికి మధ్యాహ్న భోజనం - డొక్కా సీతమ్మ భోజనం పథకం అభినందనీయం

### పేద విద్యార్థికి ఒక వరం : ఎరిక్షన్ బాబు








**యర్రగొండపాలెం-నవభూమి:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు పాల్గొని ప్రారంభించారు. 5 - 18 సంవత్సరాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలనేదే సీఎం చంద్రబాబు , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి లక్ష్యమని ఎరిక్షన్ బాబు గారు తెలిపారు. ఈ పథకం ద్వారా పేద విద్యార్థి ఆకలి తీరడమే కాకుండా, డ్రాపవుట్స్, హాజరు తగ్గటం వంటి సమస్యలు ఉండవని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పథకం ఉపయోగించుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, మండల విద్యాశాఖ అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ ను వెంటనే అమలు చేయాలి

**నెల్లూరు,జనవరి 4,(నవభూమి)::**ఎస్సీలో ఉన్నటువంటి 59 ఉపకులాలకు వారి వారి జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ ను వెంటనే అమలు చేయాలని కోరుతూ నెల్లూరు జిల్లాకు విచ్చేసిన ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రజన్ మిశ్రాని మర్యాదపూర్వకంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ కువారపు నాగేశ్వరరావు,రూరల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నందిపాటి ఇజ్రాయిల్,నెల్లూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి పలిగల పెంచలయ్య,నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మోమిడి మురళీకృష్ణ,చల్లా భాస్కర్,రమేష్,తదితరులు పాల్గొన్నారు



### ఎన్టీటిపిఎస్ కాలుష్య నివారణకు

# ఐక్యతగా కృషిచేద్దాం

### మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత!







**ఇబ్రహీంపట్నం-నవభూమి (ప్రతినిధి, జనవరి 04):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ శనివారం ఇబ్రహీంపట్నం మండలంలోని జూపూడి గ్రామంలో డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్టిటీపీఎస్ యాజమాన్యం ఎమ్మెల్యే వసంత కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ, విద్యుత్తు నిత్యవసర వస్తువుగా మారిన నేటి తరుణంలో నిరంతర విద్యుత్ ఉత్పాదన ఆవశ్యమన్నారు. విద్యుత్తు ఉత్పాదనకు థర్మల్ పవర్ స్టేషన్లో నిర్వహణ ఎంతో కీలకమన్నారు. ఈ క్రమంలో సాధారణంగానే బూడిద వెలువడుతుందన్నారు. బూడిదను ఇక్కడి నుంచి తరలించడం తప్పదన్నారు. ఈ క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ బూడిద కాలుష్యం వెలువకుండా తరలిస్తున్నట్లు వెల్లడించారు. కాలుష్య నివారణకు విస్తృతంగా చెట్లు నాటడం కూడా ముఖ్యమన్నారు. ఇప్పటికే అనధికారిక ఉన్న బూడిద నిల్వలను తొలగించినట్లు పేర్కొన్నారు. అలాగే ఎన్టీటీపీఎస్ నుంచి కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద 4 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేశారన్నారు. వీటిని అత్యంత కాలుష్య ప్రభావిత ప్రాంతమైన ఖాజీమాన్యంలో అభివృద్ధి పనులకు 3 కోట్ల రూపాయలు మరో రెండు స్మశాన వాటికల అభివృద్ధికి 1 కోటి రూపాయలు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇంకా ఎన్టీటీపీఎస్ నుంచి రావలసిన సి.ఎస్.ఆర్ నిధులను సాధ్యమైనంత త్వరగా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కాలుష్య ప్రభావిత గ్రామాల్లో ప్రతి నెలకు ఒకసారి ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఎన్టీటీపీఎస్ యాజమాన్యానికి సూచించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద సబ్సిడీపై అందిస్తున్న సోలార్ విద్యుత్తును అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్టీటిపిఎస్ కాలుష్య నివారణకు ఐకమత్యంగా కృషి చేద్దామని, ఇప్పటికే సాధ్యమైనంత వరకు బూడిద కాలుష్యాన్ని నివారించేందుకు చర్యలు చేపట్టినట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోలార్ విద్యుత్తు ఏర్పాటుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.










## కడియాల శ్రీనివాసరావుకి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే వసంత



**మైలవరం నవభూమి, ప్రతినిధి జనవరి04:**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలం కుంటముక్కల గ్రామానికి చెందిన కడియాల శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మైలవరం నియోజవర్గ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం కుంటముక్కల గ్రామంలో వారి నివాసానికి విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలోఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భవిత సెంటర్లో లూయి బ్రెయిలీ జయంతి వేడుకలు



**ఉప్పలగుప్తం (నవభూమి)**ఉప్పలగుప్తం భవిత సెంటర్లో మండల విద్యాశాఖ అధికారి ఏస్. సత్య కృష్ణ అధ్యక్షతన ఎం.పీ.పీ.ఎస్ ఉప్పలగుప్తం ప్రధానోపాధ్యాయురాలు జి. శ్యామలాదేవి ఆధ్వర్యంలో లూయి బ్రెయిలీ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవలే మరణించిన దివ్యాంగుల మండల ప్రెసిడెంట్ సుధా లక్ష్మీనారాయణ గారికి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి సత్య కృష్ణ లూయి బ్రెయిలీ చిత్రపటానికి పుష్పాలంకరణ చేసి దివ్యంగు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దృష్టిలోపం గల పిల్లల్లో అనేక సామర్థ్యాలు ఉంటాయని వాటిని వెలికి తీసి సాన పెట్టడం ద్వారా అభివృద్ధి చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని దృశ్యలోపం పిల్లలచే కేక్ కటింగ్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎం. గొల్లవిల్లి లంక రాణి,ఎస్.ఏ. ప్రత్యేక ఉపాధ్యాయుడు వై. విజయ్ కుమార్,ఎం.ఆర్.సి సిబ్బంది బి.జాన్ బాబు, కె.వెంకటేశ్వరరావు, భవిత టీచర్లు సిహెచ్.గంగాదేవి పి.వెంకటేష్, దివ్యాంగ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావానికి బయలుదేరిన హొళగుంద మండల హిందువులు

**హొళగుంద. జనవరి04 (నవభూమి)** హొళగుంద మండల హిందువులు విజయవాడలో జరిగే హైందవ శంఖారావం కార్యక్రమానికి శనివారం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో హొళగుంద మండల బజరంగ్దళ్ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు తరపున ఒక బస్సు బయలుదేరింది. శ్రీ సిద్దేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేయించి, హైందవ శంఖారావం సభ విజయవంతం అవ్వాలని స్వామివారిని కోరుతూ, జైశ్రీరామ్ నినాదాలు చేపట్టారు. హిందువులు ఏకమై హైందవ శంఖారావం బహిరంగ సభను విజయవంతం చేయాలని చెప్పారు.



### స్వయం ఉపాధి పథకం కింద బ్యాంకులకు కేటాయించిన రుణాల మంజూరు

# లక్ష్యాలను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, జనవరి 04 నవభూమి** బిసి యాక్షన్ ప్లాన్ 2024-25 పరిధిలో ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం కింద బ్యాంకులకు కేటాయించిన రుణాల మంజూరు లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా బ్యాక్వర్డ్ క్లాసెస్ సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో బిసి యాక్షన్ ప్లాన్ 2024-25 కింద ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం కింద ప్రత్యేక జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బిసి యాక్షన్ ప్లాన్ 2024-25 కింద ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం కింద జిల్లాకు 1,728 యూనిట్లు మంజూరు కావడం జరిగిందన్నారు. జిల్లాలో 13 బ్యాంకుల పరిధిలో యూనిట్ ల కింద అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 2 లక్షల రూపాయల యూనిట్ కాస్ట్ కలిగినవి 1,228 యూనిట్లు, 2 నుంచి 3 లక్షల రూపాయల యూనిట్ కాస్ట్ కలిగినవి 368 యూనిట్లు, 3 లక్షల నుంచి 5 లక్షల రూపాయలు యూనిట్ కాస్ట్ కలిగిన యూనిట్లు 132 జిల్లాకు మంజూరు కావడం జరిగిందన్నారు. ఆయా బ్యాంకులకు కేటాయించిన లక్ష్యాలను చిత్తశుద్ధితో పనిచేసి పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలని భావిస్తోందని, ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వెనుకబడిన వారిని గుర్తించి ముందుకు తీసుకురావాలని, అర్హులైన వారికి ఉన్న సౌకర్యం కల్పించాలన్నారు. ఈనెల 8వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఆన్లైన్లో సైట్ ఓపెన్ కావడం జరుగుతుందని, మీసేవ, సచివాలయంలో అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఈబీసీ నిరుద్యోగ యువకులకు జనరిక్ మెడికల్ షాపులను ఏర్పాటు చేయడం జరుగుతోందని, యూనిట్ కాస్ట్ 8 లక్షల రూపాయలు ఉండగా, సబ్సిడీ 4 లక్షల రూపాయలు, బ్యాంకు రుణం 4 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాకు



72 జనరిక్ మెడికల్ షాప్లు మంజూరు కావడం జరిగిందని, అర్హత కలిగిన బిసి, ఈబీసీ నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనరిక్ మెడికల్ షాప్ లపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, ఎల్డీఎం నర్సింగరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఫిషరీస్ టిడిపి శ్రీనివాస్ నాయక్, డిసిసిబి సీఈవో సురేఖ రాణి, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణయుత విద్యతోనే ఉజ్వల భవిత

- **మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్!**

**మైలవరం-నవభూమి ప్రతి నిధి, జనవరి 04):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ శనివారం మైలవరంలోని వీ.వీ.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు.మెనూలో చేర్చిన ఆహార పదార్థాలు పరిశీలించి,రుచితో పాటు శుచిగా భోజనాన్ని విద్యార్థులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ,నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలులోకి తీసుకువచ్చారని,ఇంటర్మీడియట్ విద్యను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటి ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ నిర్మాణాత్మక చర్యలకు శ్రీకారం చుట్టారన్నారు.అలాగే రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు.అలాగే గత ప్రభుత్వ విధానాలతో నిర్వీర్యమైన ఇంటర్ విద్యను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం, పోషకాహారం పంపిణీ, అత్యుత్తమ ఫలితాల సాధనకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకే భోజన మెనూలో కూడా మార్పులు చేసిందన్నారు.జూనియర్ కళాశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సంకల్ప్ పేరిట వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు. దీనికోసం సాయంత్రం అదనంగా గంట సమయం కళాశాలలో స్టడీ అవర్ ఏర్పాటు చేశారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణతో విద్యార్థులు స్టడీ అవర్స్ ను సైతం చక్కగా సద్వినియోగం చేసుకోవాలని,అధ్యాపకులు అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే వసంత తెలిపారు .విద్యార్థుల తల్లిదండ్రులు కూడా వారిని నిరంతరం పర్యవేక్షించాలని, అలాగే ముఖ్యంగా దినదినాభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సృజనాత్మకతను పెంచుకోవడానికి వినియోగించాలన్నారు.స్మార్ట్ ఫోన్లను, కంప్యూటర్లను, వాటిలో ఉండే సమాచారాన్ని సద్వినియోగం చేసుకోవాలి. వాటివల్ల మంచి ఎంత ఉంటుందో...చెడు కూడా అంతే ఉంటుంది. మంచిని గ్రహించి, చెడుకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే వసంత తెలిపారు.విద్యార్థులు సానుకూల దృక్పథం, క్రమశిక్షణ, పట్టుదల, సమయస్ఫూర్తి, కార్యదీక్ష, అంకితభావం, తెలివితేటలు, చురుకుదనం కలిగిఉండాలన్నారు.ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలనే తపన కలిగి ఉండాలని,విద్యార్థుల తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలని,భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన విధంగా కలలు కని, వాటిని సాకారం చేసుకోవాలని ఎమ్మెల్యే వసంత తెలిపారు.అనంతరం పి.ఆర్.టి.యు క్యాలెండర్లు, సేన దినపత్రిక క్యాలెండర్లను ఎమ్మెల్యే వసంత ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.











## ఘనంగా ఈమని జన్మదిన వేడుకలు






**మైలవరం నవభూమి ప్రతినిధి, జనవరి 04):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలం ఆత్కూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు ఈమని మురళీకృష్ణ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈమని మురళీకృష్ణ మొదటి నుంచి పార్టీలో చురుగ్గా పనిచేస్తూ,తన వంతు సహాయాలు చేస్తూ ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ, మొదటి నుంచి పార్టీకి కట్టుబడి పనిచేసే నాయకుడుగా ఈమని మురళీకృష్ణ ఎదిగాడని చెప్పుకోవచ్చు. ఈమని మురళీకృష్ణ జన్మదిన వేడుకలు సందర్భంగా ఈమని మురళీకృష్ణ ఫ్రెండ్ సర్కిల్ యూత్ ఈ సందర్భంగానే భారీగా ఈమని మురళీకృష్ణ జన్మదిన వేడుకల ఫేక్సీలు కట్టడం విశేషంగా చెప్పుకోవచ్చు. ఈ సందర్భంగానే తన ఫ్రెండ్స్ సర్కిల్ మధ్య ఈమని మురళి కృష్ణ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## ఘనంగా సర్‌లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

### హాజరైన అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ

**అనంత పురం జనవరి 04 నవ భూమి** అనంతపురం నగరంలోని యాదవ్ ఫంక్షన్ హాల్ నందు విజువల్లీ చాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్ లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకల్లో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా, స్టేట్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్లో విజేతలుగా నిలిచిన అందులకు మెమెంటోలను ఎంపీ అంబికా అందజేశారు. సర్ లూయిస్ బ్రెయిలీ జీవిత పోరాటం ప్రతిభావంతులకు ప్రేరణగా నిలుస్తోంది. మన సమాజంలోని ప్రతి ఒక్కరి ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## డొక్కా సీతమ్మ మధ్యాహ్న

# భోజన పథకం.. జిల్లాకు వరం

- కరవు ప్రాంతంలో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది
- రామగిరిలో పథకం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- వెనుకబడిన ఈ ప్రాంతంలో ఎన్నో పాఠశాలలు, కళాశాలలు తీసుకొచ్చింది పరిటాల రవినే
- ఎమ్మెల్యేగా ఉన్నా లేకున్నా.. పరిటాల రవి భార్యగా ఈ ప్రాంతానికి సేవ చేస్తా







**అనంతపురం బ్యూరో జనవరి 04 నవభూమి** కరవు ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లాకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఒక వరం లాంటిదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి జూనియర్ కళాశాలలో ఈ పథకాన్ని ఆమె ప్రారంభించారు. ముందుగా కళాశాలలో తరగతి గదులు, భవనాల్ని పరిశీలించారు. అనంతరం డ్రగ్స్ వద్దు బ్రో అనే అంశం మీద అవగాహన కల్పించి.. విద్యార్థులతో చర్చించారు. ఆ తర్వాత విద్యార్థులకు భోజనం వడ్డించి విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రామగిరి మండలం అత్యంత వెనుకబడిన ప్రాంతమని.. ఇక్కడ గతంలో చదువుకోవాలంటే సరైన పాఠశాలలు ఉండేవి కాదన్నారు. అందుకే ఆ రోజుల్లో పరిటాల రవీంద్ర పదవ తరగతి వరకు మాత్రమే చదువుకోగలిగారన్నారు. ఈ పరిస్థితిని గమనించి.. మండలంలో అనేక ప్రాంతాలకు పాఠశాలలు మరియు పేరూరులో గురుకుల పాఠశాల తీసుకొచ్చారన్నారు. వాటికి కొనసాగింపుగా పరిటాల రవిగారి ఆశయం మేరకు ఇక్కడ తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జూనియర్ కళాశాల, 10ఎకరాల స్థలం డొనేట్ చేసి నసనకోటలో గురుకుల పాఠశాలలు, వాటికోసం అనేక భవనాలు నిర్మించి ఇచ్చామన్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నా లేకున్నా పరిటాల రవీంద్ర భార్యగా ఈ ప్రాంతానికి సేవలందిస్తానని సునీత స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నసనకోట ముత్యాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులుగా ఉన్న కొండన్న గారు ముత్యాలమ్మ ఆలయ కమిటీ ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టారని వాటిని కూడా కొనసాగిస్తామన్నారు. ఇలాంటి ప్రాంతంలో ఇప్పుడు జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడే జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం తీసుకొచ్చారని.. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక దానిని రద్దు చేశారన్నారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 475 కళాశాలల్లో 1.48 లక్షల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్టు చెప్పారు. ఈ పథకం కోసం ప్రభుత్వం ఈ సంవత్సరం 28 కోట్లు ఖర్చు చేస్తోందని.. వచ్చే ఏడాది 86 కోట్లు ఖర్చు చేస్తారన్నారు. ఈ పథకం వలన రాష్ట్రంలోని ప్రభుత్వ కళాశాలల్లో హాజరు శాతం, విద్యా ప్రమాణాలు మెరుగుపడుతాయన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి కాలేజీలో మొత్తం 230మంది విద్యార్థులు, ఆత్మకూరు కాలేజీలో 200మంది విద్యార్థులకు ఇది ఉపయోగపడుతుందన్నారు. వారంలో 6 రోజులు 6 రకాల మెనూ వడ్డిస్తారని.. గుడ్లు, వేరుసెనగ బెల్లం చిక్కీలు, రాగిజావ కూడా ఇస్తున్నట్టు చెప్పారు. ఈ మెనుని కళాశాలలో అందరికీ కనిపించే విధంగా బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే వచ్చే 4ఏళ్లలో రామగిరి జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మాణం, ఆటస్థలం, హాస్టల్ వసతి కల్పిస్తామని హామీ ఇచ్చారు. జూనియర్ కళాశాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సునీత లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. పలువురు దాతలు కళాశాలకు విరాళాలు ప్రకటించారు. ఆర్.కొత్తపల్లి గ్రామానికి చెందిన ముప్పాళ్ల పరమేష్ 2కంప్యూటర్లు, కలికివాండ్లపల్లి సంజీవరెడ్డి 50వేలు, రామగిరి మండలకేంద్రానికి చెందిన ఆంజనేయులు 50వేలు, పేపర్ శీనా 25వేలు, గుర్రం శీనా 15వేలు, అక్కులప్ప 10వేలు, పూజారి ప్రతాప్ 5వేలు ప్రకటించడంతో పాటు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు కళాశాల ఆవరణలో డయాస్ నిర్మాణానికి అంగీకరించారు. ఆర్థిక సహాయం ప్రకటించిన దాతలను ఎమ్మెల్యే సునీత అభినందిస్తూ వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి మన ప్రాంతంలో మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడదామని పిలుపునిచ్చారు.

# అశోక్ వర్ధన్‌కు మహాసేన ఆర్ధిక సహాయం

**కొత్తపేట జనవరి 4(నవభూమి విలేఖరి):**డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మహాసేన ఇన్చార్జి అశోక్ వర్ధన్ కు బ్రెయిన్ జరిగిన విషయం తెలుసుకుని మహాసేన సభ్యులు శనివారం బిళ్ళకుర్రులో ఆయన ఇంటి వద్ద పరామర్శించి మహాసేన అధ్యక్షుడు సరిపెళ్ళ రాజేష్ పంపించిన సొమ్ము రూ. 80 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ సోదరుడు నాని బాబు మాట్లాడుతూ సరిపెళ్ళ రాజేష్ తమ ఆర్థిక స్తోమత తెలుసుకుని హాస్పిటల్ లో ఉన్నపుడు ఆర్థికంగా ఎంతో సహాయపడ్డారని, మరోసారి రూ.80 వేలు ఇంటికి పంపించారని తెలిపారు. ఆయన మేలు జీవితంలో ఎన్నడూ మరువలేమని, తమ కుటుంబం రాజేష్ మహాసేన కు రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాసేన అంతర్జాతీయ కార్యదర్శి రంజిత్,ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఇంచార్జ్ రవీంద్ర (పండు),కువైట్ మహాసేన సెక్రటరీ గెడ్డం సునీల్,అమలాపురం మహాసేన వర్కింగ్ ప్రెసిడెంట్ నగేష్ గారు,అంబేద్కర్ కోనసీమ జిల్లా మహాసేన ముఖ్యసభ్యులు తాడి సందీప్,తాడి అభి,గుమ్మడి రమేష్(ఏస్ సి టైగర్ ) తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమం,అభివృద్ధి రెండింటిని సమానంగా చూస్తాం

### అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం జనవరి 04 నవభూమి** అనంతపురం నగరంలోని ప్రభుత్వ కె ఎస్ ఆర్ బాలికల జూనియర్ కళాశాల లో జూనియర్ బాయ్స్ న్యూ టౌన్ కాలేజ్ నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి నాణ్యమైన ఆహారం ఎంతో ముఖ్యమని రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం అమలు చేయడం జరిగిందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మనం తీసుకునే చిన్నచిన్న మార్పులే పెద్ద పెద్ద విజయాలకు దారితీస్తాయి. ఈ పథకం ద్వారా విద్యార్థులు మరింత ఆరోగ్యంగా ఉండి తమ చదువుపై పూర్తి దృష్టి పెట్టగలుగుతారని విశ్వసిస్తున్నాను. కూటమి ప్రభుత్వం గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు అధికారంలో కి వచ్చిన వెంటనే అమలు చేస్తామని చెప్పడం జరిగిందని అందులో వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు ప్రతినెల స్వయాన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా వృద్ధులకు వికలాంగులకు పింఛన్లు అందించడం జరుగుతోందన్నారు. అలాగే రాష్ట్రంలో పేదల కడుపులు నింపాలనే దేశంతో రాష్ట్రంలో ఒకే మారు 200 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలో ప్రతి మండల కేంద్రంలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. జూన్ మాసంలో తల్లికి వందనం పథకం ద్వారా పాఠశాలలో చదివే విద్యార్థులకు నగదును బ్యాంకు ఖాతాలకు ప్రభుత్వం జమ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు.

# అంధుల జీవితాల్లో వెలుగు లూయిస్ బ్రెయిలీ

### మేయర్ స్రవంతి జయవర్ధన్

**నెల్లూరు,జనవరి 4,(నవభూమి)::**బ్రెయిలీ లిపిని కనిపెట్టిన లూయిస్ బ్రెయిలీ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జనవరి 4న 'ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం' జరుపుకుంటారని, అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ స్మరించుకున్నారు. స్థానిక కలెక్టర్ బంగ్లా సమీపంలోని పార్కులో లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి మేయర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బ్రెయిలీ లిపి ఆవిష్కరణ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంధులు మెరుగైన జీవితాన్ని గడుపుతున్నారని, అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. బ్రెయిలీ లిపి పేరుతో ప్రింటింగ్, రైటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేసిన ఫ్రెంచ్ ఉపాధ్యాయుడు బ్రెయిలీ అని, ఈ లిపిని అంధులు రాయడానికి,చదవడానికి విస్తృతంగా ఉపయోగిస్తారని వివరించారు.



### గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంను

# పకడ్బందీగా అమలు చేయాలి

◆ చట్టంపై విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి ◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం జనవరి 04 నవభూమి** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అమలుపరిచే గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం (పిసి%ఽ%పిఎన్డిటి ఆక్ట్) అమలుపై జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ మీటింగ్ ను, ఏఆర్టి %ఽ% సరోగసి యాక్ట్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ప్రతి స్కాన్ సెంటర్ యాక్ట్ ప్రకారం నిర్వహించే విధంగా వైద్య ఆరోగ్యశాఖ తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలోని మారుమూల ప్రాంతాలలో ఈ చట్టంపైన, పుట్టబోయే బిడ్డ ఆడైనా, మగైనా ఒకటే అను విషయాన్ని ప్రజలందరికీ కూడా అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీ స్త్రీలకు స్కాన్ మిషన్స్ ద్వారా కడుపులో పెరుగుతున్న బిడ్డ యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికే తప్ప కడుపులో పెరుగుతున్నది ఆడ, మగ అని తెలుసుకోవడానికి కాదని అవగాహన కల్పించాలన్నారు. ఏ స్కానింగ్ సెంటర్లో అయినా లింగ నిర్ధారణ చేసినట్లు అయితే చట్ట ప్రకారం కేసులు నమోదుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఆడపిల్ల యొక్క ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియజేయాలని ఆదేశించారు. జిల్లాలోని రైల్వే స్టేషన్స్, బస్టాండ్స్, సినిమా హాల్స్, మొదలగు పబ్లిక్ ప్రాంతాల్లో ఈ చట్టంపైన ప్రజలకు అవగాహన కోసం ఫ్లెక్సీ బోర్డ్స్ ను సంబంధిత అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. మారుమూల గ్రామాల్లోను, పాఠశాలల్లోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా సరిహద్దు జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని వచ్చే నెలలో సంబంధిత వివరాలు వెల్లడించాలన్నారు. అధికారులంతా నిబంధనల ప్రకారం పని చేయాలన్నారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా జడ్జ్ శోభారాణి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై ప్రస్తుత పరిస్థితుల్లో అవగాహన ఎంతో ముఖ్యమని, స్వచ్ఛంద సంస్థలతో కలిసి మారుమూల గ్రామాల్లో, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు లీగల్ సర్వీసెస్ అథారిటీ నుంచి సహకారం అందిస్తామన్నారు. అధికారుల సమన్వయం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ మనసుపెట్టి పని చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి.దేవి, స్త్రీ వ్యాధి నిపుణులు డా.శంషాద్ బేగం, పోలీస్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.వెంకటేశులు, ఆర్డిటి సంస్థ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ దుర్గేష్, రెడ్స్ సంస్థ భానుజ, మాస్ మీడియా అధికారి త్యాగరాజు, గంగాధర్, వేణుగోపాల్, లీగల్ అడ్వైజర్ ఆశారాణి, తదితరులు పాల్గొన్నారు.





# జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం

◆ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం

**కుక్కునూరు విలేఖరి(నవభూమి)జనవరి 4 :-** స్థానిక కూటమి నాయకులు చేతుల మీదుగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ గారి చేసిన సేవలను స్మరిస్తూ, ఇటువంటి గొప్ప మహనీయురాలి పేరు మీద మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయమని తెలియజేశారు. ఇటువంటి గొప్ప ఆలోచనలను ప్రతిపాదన చేసినటువంటి ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, ఈ పథకం అమలు చేసిన చేసినటువంటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేయడమైనది. ఈ కార్యక్రమంలోనాయకులు టిడిపి సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ,పులి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మధుర వెంకటరమణ,బొల్లి కృష్ణ,బిజెపి నాయకులు లక్ష్మణాచారి,బాలాజీ,పిచ్చుక హరి,పుప్పల సురేష్,శాఖపల్లి చంద్రరావు,శీలం లక్ష్మయ్య కుచ్చర్లపాటి అప్పలరాజు,జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ, సీతారామయ్య పాల్గొనడం జరిగింది.







## ద్విచక్ర వాహన దారులకు ఎస్సై రాజేష్ కౌన్సిలింగ్





**ఉప్పలగుప్తం (నవభూమి)**ఉప్పలగుప్తం పోలీసు స్టేషన్ ఎస్.ఐ రాజేష్ మండలములోని సన్నవిల్లి సెంటర్ నందు వాహనాల చెకింగ్ నిర్వహించి ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ నిబంధలపై మరియు హెల్మెట్ ఉపయోగల పై అవగాహన కలిగించి అందరు కూడా తప్పకుండా హెల్మెట్ ధరించాలని కౌన్సెలింగ్ చేయడం జరిగింది

## మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం




**కొత్తపేట నవభూమి:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ది. 04.01.2025 శనివారం తైలాభిషేకములు ద్వారా రూ. 78,195/-లు మరియు అన్న ప్రసాదం విరాళాలుగా రూ. 19,570/-లు మొత్తం వెరసి రూ.97,765/- ఆదాయం వచ్చింది.నల్లం సూర్య చక్రధర రావు ,ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

## పంచాయితీ రోడ్డు మీద కర్రల పొయ్యలు

### పట్టించుకోని పంచాయితీ సిబ్బంది

**మాడుగుల జనవరి 4 నవభూమి** : మండల కేంద్రం మాడుగుల లో ఎన్.ఎస్.ఆర్ గోడౌన్ వెనుక మోద మాంబ కొలనీ , స్థానిక 16 వ వార్డు మెంబర్ జవ్వాది వరహాలు వీధి లో పంచాయితీ రోడ్డు మీద కర్రల పొయ్యల ను పెట్టి రోడ్డు వెడల్పు ను తగ్గిస్తున్నారు.రోడ్డు మీద కర్రల పొయ్యలు పెట్టడమే కాకుండా వాటిని రోడ్డు మీద పెట్టకూడదని ప్రశ్నించిన వారిని దృష్పదజాలంతో తిడుతున్నారు.ప్రశ్నించినవారు పంచాయితీ కి కంప్లయింట్ చేస్తామని చెప్పిన కూడా , పంచాయితీ కే కాదు మీకు నచ్చిన చోట కంప్లయింట్ చేసుకోండి అని వారు అంటున్నారు.అంతే కాకుండా కర్రల పొయ్యలు తీయడానికి వీలు కాకుండా వాటిని మట్టి తో రోడ్డు కు గట్టిగా అదిమి పెట్టి పొయ్యలను పెడుతున్నారు.ఇసుక సిమెంట్ కలిపిన దానిని పంచాయితీ రోడ్డు పై రెండు అడుగులు మందం గచ్చులా చేసి దానిపై నడవకుండా చేస్తూ, రోడ్డు వెడల్పును తగ్గిస్తున్నారు.అలాగే లోపల ఉన్న గృహాలకు వాహనాలు రాకుండా అడ్డుగా ఈ కర్రల పొయ్యలు , బైకులు , నీళ్ళ డ్రమ్ములు , సైకిల్లు వంటివి పెట్టి లోపల ఇళ్ళకు వెళ్లకుండా చేస్తున్నారు.రోడ్డు మీద సైకిల్లు , నీళ్ళ డ్రమ్ములు అడ్డుగా ఉన్నాయని తీసినందుకు దురుసుగా ప్రవర్తిస్తున్నారు. కావున పంచాయితీ సిబ్బంది తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.



### ఎస్ సి ఉపకులాలకు సంబంధించిన

# పూర్తి సమాచారాన్ని అందించాలి

- జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన రాజీవ్ రంజన్ మిశ్రా
- ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా







**నెల్లూరు,జనవరి 4,(నవభూమి)::**ఎస్ సి ఉప కులాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందించాలని ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా అధికారులకు సూచించారు.ఆర్ అండ్ బి అతిథి గృహంలో కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాను జిల్లా కలెక్టర్ ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.శనివారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఏకసభ్య కమిషన్ చైర్మన్ జిల్లా స్థాయి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ ఉపకులాల వారీగా విద్య,ఉద్యోగ, ఆర్థిక,సాంఘిక,రాజకీయంగా ఎస్సీల స్థితిగతులను అందజేయాలని కోరారు.షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ ఫలాలు ఉప కులాల వారందరికీ సమానస్థాయిలో అందాలనేది ప్రభుత్వ ఉద్దేశమని, కమిషన్ జిల్లాలో పర్యటించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందన్నారు.ఈ సందర్భంగా కమిషన్ ఉద్దేశాలను చైర్మన్ వివరిస్తూ రిజర్వేషన్ ప్రయోజనాలు అందరికీ సమానంగా పంపిణీ చేయడానికి రాష్ట్రాలు షెడ్యూల్ కులాలను ఉప వర్గీకరించవచ్చునని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ను నియమించిందన్నారు.ఇందులో సాంఘిక, ఆర్థిక,విద్యా పరంగానే కాకుండా రాజకీయంగా కూడా షెడ్యూల్డ్ కులాల స్థితిగతులను పరిశీలన చేస్తుందన్నారు.అదేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ పథకాల షెడ్యూల్ కులాల లబ్ధిదారుల్లో ఉపవర్గాలను కూడా పరిశీలించవలసి ఉంటుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా షెడ్యూల్డ్ కులాలలో 59 ఉపకులాల వారున్నారని,ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 45కు పైగా ఉప కులాల వారున్నారని తెలిపారు.ఉమ్మడి నెల్లూరు జిల్లా సరిహద్దుగా తమిళనాడు రాష్ట్రం ఉండడంతో ఆ ప్రాంతం నుండి అరవమాలల పేరుతో కొందరు మన రాష్ట్రంలో స్థిరపడిపోయారన్నారు.సామాజిక,ఆర్థిక ప్రొఫైల్ ఆధారంగా ఉపకులాల వర్గీకరణను పరిశీలిస్తామన్నారు.అదేవిధంగా స్వయం సహాయక గ్రూపులు,ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల షెడ్యూల్డ్ కులాల లబ్ధిదారుల్లో ఉప కులాల వివరాలను సమర్పించాల్సిందిగా డిఆర్ డిఏ పథక సంచాలకులను ఆదేశించారు.అలాగే హౌసింగ్ లబ్ధిదారుల్లోని ఉప కులాల వివరాలను కూడా సమర్పించాలన్నారు.అదేవిధంగా రాజకీయపరంగా ఉమ్మడి జిల్లాలోని జడ్పిటిసి, ఎంపీటీసీ సభ్యులు,గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు తదితర పదవుల్లోని షెడ్యూల్డ్ కులాల ఉప కులాల వివరాలను సమర్పించాల్సిందిగా జెడ్పి సీఈవో,డిపిఓలను ఆదేశించారు. అదేవిధంగా వివిధ వర్గాలు వారి వినతలను పరిశీలించి సమగ్ర నివేదిక ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ కమిషన్ వారు కోరిన విధంగా వివిధ శాఖల్లోని షెడ్యూల్డ్ కులాల ఉప కులాల వివరాలు, అలాగే వివిధ పథకాల లబ్ధిదారుల్లోని షెడ్యూల్డ్ కులాల ఉప కులాల వివరాలతో కూడిన సమగ్ర నివేదిక అందజేయవలసిందిగా జిల్లా అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్,ఎఎస్పీ సౌజన్య,డిఆర్ఓ ఉదయ్ భాస్కర్, కమిషన్ జిల్లా పర్యటన లైజనింగ్ అధికారి, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, %ఎ%సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణిలతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పార్టీకోసం కష్టపడే మనసు కలిగిన పిచ్చన్నను కోల్పోయినాను

- పిచ్చయ్య పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించిన నాయకులు
- తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరీక్షణ బాబు



**యర్రగొండపాలెం నవభూమి** పుల్లలచెరువు పట్టణంలో టీడీపీ నాయకులు పసుపులేటి పిచ్చయ్య భౌతికకాయానికి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు . జనసేన పార్టీనియోజకవర్గపు ఇంచార్జి పాకనాటి గౌతమ్ రాజు వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి యన్. శ్రీనివాస్ నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో పాటు టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్. మాజీ మండల పార్టీ అధ్యక్షుడుమేడికొండ లక్ష్మీనారాయణ. గజ్వల్లి భాస్కరరావు నీటిసంఘ అధ్యక్షుడు కే కుమార్ స్వామి. ఉప్పల హనుమంత రావుజనసేన పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కొటారి అచ్చయ్య. ఆకుల వెంకటేశ్వర్లు. డి వెంకటేశ్వర్లు(ఆర్మీ) తెలుగుదేశం పార్టీ నాయకులు జన సేన పార్టీ నాయకులుకార్యకర్తలు పాలుగొని నివాళులర్పించారు





## ముత్యాల ముగ్గులు పోటీల్లో బహుమతి అందుకుంటున్న వేమన సౌమ్య (ఝాన్సీ)







**దెందులూరు జనవరి 4 నవభూమి** నూతన సంవత్సరం సంక్రాంతి సందర్భంగా తెలుగుదనాన్ని సంప్రదాయాలను గౌరవించేందుకు కాపాడేందుకు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి నిర్వహించిన జిల్లా స్థాయి ముత్యాల ముగ్గుల పోటీల్లో పలువురు విజేతలుగా నిలిచారు. దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలోని గౌడ వీధికి చెందిన వేమన సౌమ్య ఝాన్సీ ముగ్గుల పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆవరణలో జరిగిన ముగ్గుల పోటీల్లో విజేత అయిన కన్సోలేషన్ బహుమతి పొందిన వేమన ఝాన్సీ సౌమ్యకు చింతలపూడి (ఎమ్మెల్యే) శాసనసభ్యులు సొంగా రోషన్ బాబు. ఏబీఎన్ ఆంధ్ర జ్యోతి జిల్లా మేనేజర్ హరిబాబు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## హైందవ శంఖారావాన్ని విజయవంతం చేయాలి

### జనసేన మండల నేత కొండేటి హనుమంతు



**దెందులూరు-నవభూమి:** గన్నవరంలో ఆదివారం జరిగే హైందవ శంఖారావాన్ని లక్షలాదిగా భక్తులు హాజరై విజయవంతం చేయాలని జనసేన దెందులూరు మండలం నాయకులు గోపనపాలెం మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు అన్నారు. శనివారం కోపనపాలెంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేవాలయాల పరిరక్షణకు విశ్వహిందూ పరిషత్ అనేక ధార్మిక సంస్థలు చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమన్నారు. సనాతన సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అందిస్తున్న సహాయ సహకారాలు కృషి కి మద్దతుగా లక్షలాదిమంది హైందవ శంఖారావానికి హాజరై విజయవంతం చేయాలన్నారు.

### విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులలో

# సృజనాత్మకతను వెలికితీస్తాయి

- విద్యార్థులలో సైన్స్ పట్ల మరింత ఆసక్తి పెంచి, భావి శాస్త్రవేత్తలుగా రూపొందించాలి
- జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి
- కొవ్వలిలో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి











**దెందులూరు, జనవరి, 4 నవభూమి** ఏలూరు జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను దెందులూరు మండలం కొవ్వలి జిల్లా పరిషత్ హై స్కూల్లో శనివారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రారంభించారు. ముందుగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ తో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ సైన్స్ పరిశోధనలపట్ల విద్యార్థులను ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు పద్మశ్రీ సూచించారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీస్తాయన్నారు. రేపటి పౌరుల్ని ప్రతిభ కల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్ది దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. వరదలు, రోడ్లు, అగ్నిప్రమాదాలు, జనసమ్మర్థం కలిగిన ప్రదేశాలలో ఏదైనా ప్రమాదాలు జరిగితే టెక్నాలజీ ద్వారా నివారించడం, రోడ్లు శాశ్వతంగా మరమ్మత్తులకు గురికాకుండా, చెత్త ను పర్యావరణహితంగా నిర్మూలించడం, వంటి అనేక సామజిక అంశాలపై చిన్నతనంలోనే పరిశోధనలు చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఇటువంటి కార్యక్రమంలో తాను పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. విద్యార్ధులలో సైన్స్ పట్ల ఆసక్తి పెంచేందుకు ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. జిల్లాలోని పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక అంశాలలో ఉత్తమమైన 81 ప్రదర్శనలను జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలలో ప్రదర్శించడం జరిగిందన్నారు. వీటిలో ఉత్తమమైన వాటిని రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలను రూపొందించేలా విద్యార్థులలో ప్రేరణ కలిగించాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, జిల్లా విద్యా శాఖాధికారి వెంకట లక్ష్మమ్మ, తహసీల్దార్ సుమతి, ఎంపిడిఓ శ్రీదేవి, డిప్యూటీ డీఈఓ రామన్నదొర, జిల్లాలోని అన్ని మండలాల ఎంఈఓ లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.ఎల్. ఎన్ .వి.జి. శర్మ, సర్పంచ్ మధులత, ఉప సర్పంచ్ జి. కొండలరావు, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ గణేష్ కుమార్, ప్రభృతులు పాల్గొన్నారు.

## కొరిశపాడు మండలంలో పర్యటించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**మేదరమెట్ల, జనవరి 4 (నవభూమి)** కొరిశపాడు మండలంలో ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.పి, ఎం.ఈ.ఎఫ్ నాయకులు శనివారం రాత్రి గ్రామాలలో పర్యటించారు. ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షులు మారుతి ప్రసాద్ మాట్లాడుతూ.. దళితులు స్థానిక వీ.ఆర్వో సమక్షంలో తమ కులం, విద్యార్హతలను సరిచేసుకోవాలని సూచించారు. ఎస్.సి వర్గీకరణ పై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిటీ రేపు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పర్యటిస్తున్నందున, కమిటీ చైర్మన్ రాజీవ్ మిశ్రాకు తమ కులానికి సంబంధించిన వినతి పత్రాలు సమర్పించాలన్నారు. కార్యక్రమంలో తేళ్లా శ్రీనివాసరావు, దేవ సాయం, రమేష్, సురేష్, శ్రీకాంత్, టైట్కలర్ రవి తదితరులు పాల్గొన్నారు.



## లూయిస్ బ్రెయిలీ విభిన్న ప్రతిభవంతుల కోసం కనుగొన్న లిపితో నేడు అంధుల ప్రతిభను గుర్తిస్తున్నాము

**: ఎరిక్షన్ బాబు**






**యర్రగొండపాలెం-నవభూమి:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిలీ కనిపెట్టిన లిపి వలన ఎందరో విభిన్న ప్రతిభావంతులు వారి ప్రతిభను కనబరచడంలో ఏంతో ఉపయోగపడింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గం లో ఉన్న ప్రతి ఒక్క విభిన్న ప్రతిభా విద్యార్థికి 5వేల రూపాయల చొప్పున మొత్తం 2 లక్షల రూపాయల చెక్కును అలాగే విద్యార్థులకు దుప్పట్లు అందజేశారు.కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, కళాశాల సిబ్బంది, కూటమి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

### డొక్కా సీతమ్మ పేరిట మధ్యాహ్న భోజనం ప్రారంభోత్సవం

**కౌతాళం, జనవరి04(నవభూమి న్యూస్):** రాష్ట్ర కూటమి ప్రభుత్వ ప్రవేశ పెట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం కౌతాళంలోనీ జూనియర్ కళాశాలలో కూటమి నాయకులు వెంకటపతి రాజు, సతీష్ నాయుడు మరియు కాశీ విశ్వనాథ్ చేతుల మీదుగా ప్రారంభించారు. భావితరాల ఉజ్వల భవిషత్ కోసం ఆరోగ్యకరమైన భోజనం విద్యార్థులకు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కళాశాల విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్య అందించాలని ,విద్య వ్యవస్థలో మార్పులు , డిజిటల్ విద్య అందించాలని విద్య శాఖ మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమం అనంతరం స్థల దాత విజయభాస్కర్ రెడ్డి వీరి సతీమణిని పూలమాలతో సన్మానించారు. కూటమి నాయకులు విద్యార్థులకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామలింగ అన్న, సుబ్రహ్మణ్య రాజు, నీలకంఠ రెడ్డి, మాజీ ఎంపిటిసి సౌద్రి బసవరాజు, రాజనందు,రాజబాబు, నరసప్ప , కకం మరియు జనసేన రామాంజినేయులు,బిజెపి హనుమంతు,కృష్ణ, లింగేష్, అమ్ముమలీ,గోట్టయ్య,నాగరాజు, వన్నూర్ శ్రీరామ్, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నాణ్యమైన పోషకాహారం

# అందే దిశగా భోజనం పథకం

◆ ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు, డిఆర్ఓకే మాధవీలత

**అమలాపురం జనవరి 4(.నవభూమి ప్రతినిధి:)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో శనివారం నుండి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం జిల్లా వ్యాప్తంగా 13 జూనియ,ర్ కళాశా లలో ప్రారంభం అయిం దని స్థానిక శాసనసభ్యు లు అయితా బత్తుల ఆనందరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక వెచ్చ వారి అగ్ర హారంలోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యా హ్న భోజన పథకాన్ని శాసనసభ్యులు డిఆర్ఓ కె మాధవిలు ప్రారంభించి . విద్యార్థులతో సహా పంతి భోజనంలో పాల్గొని. విద్యార్థులతో భోజనం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లా డుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లో కేష్ ఎంతోమంది నిపుణు లతో మధ్యాహ్న భోజన పథకాన్ని రూపొందించి హాజరు శాతాన్ని పెంచ డంతో పాటుగా నాణ్య మైన పోషకాహారాన్ని అందించే దిశగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సమీపంలో ఉన్న పాఠ శాలల్లో భోజనాలను తయారు చేసి తాజాగా వాహనాలలో భోజనా లను ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు తరలిస్తా రని తెలిపారు. ఈ యొ క్క పథకానికి నిత్యాన్న దాత డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంగా నామ కరణం చేశారన్నారు. పోషక విలువలు కలిగిన నాణ్యమైన భోజనాన్ని అందించేందుకై ఈ యొ క్క పథకాన్ని రూపొందిం చారన్నారు ఒకవైపు విద్యార్థులు అర్ధాకలితో విద్యను అభ్యసించడం, మరోవైపు చాలా మంది విద్యార్థులు రోజూ ఉద యం 8 గంటలకు బయ ల్దేరి సుదూరం నుంచి ప్రయా ణించి కాలేజీకి చేరుకోవ డం కొన్నిసార్లు ఇంట్లో వీలు కుదరకపోవడం, ఉదయాన్నే వండి తెచ్చుకున్న క్యారేజీ మధ్యాహ్ననికి పాడవ డంతో విద్యార్థులు అవ స్థలు పడుతున్నారన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించి ఈ యొక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ పథకం అమలు మూ లంగా విద్యార్థిని విద్యా ర్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తు న్నారన్నారు డి ఆర్ ఓ కే మాధవి మాట్లాడుతూ జిల్లాలోని 13 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 2,414 మంది విద్యార్థిని విద్యార్థులు విద్యను అ భ్యసించుచున్నారన్నారు ఇందులో 1,382 మంది మొదటి సంవత్సరం, 1,132 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు ఉన్నారన్నారు. జూనియ ర్ కళాశాలల్లో చదివే ఇంటర్ విద్యార్థులకూ నేటి నుంచి మధ్యాహ్న భోజనం అందించను న్నారు ఇంటర్మీడియట్ విద్యను





బలోపేతం చేసే దిశగా నిర్మాణాత్మక చర్యలకు శ్రీకారం చుట్టి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల హాజరు శాతం, ఉత్తీర్ణతా ఫలితాలు ఫలితాల మెరుగుదలకు ప్రణాళి కలు రచించారనీ. ఇందు లో భాగంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజ న పథకాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రారంభించారన్నారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గండిహారిక, మెట్ల రమణబాబు ప్రజాప్రతినిధులు జూనియర్ కళాశాల లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని

## ప్రారంభించిన ఎమ్మెల్యే శిరీష దేవి దంపతులు

◆ అడ్డతీగల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే దంపతులు

**అడ్డతీగల నవభూమి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తొలిసారిగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పేరిట రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ పథకం పెట్టడం ఎంతో గొప్ప విషయం అని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులందరూ కూడా ఎటువంటి చెడు అలవాట్లకు లోనవ్వకుండా వారి ఉజ్వల భవిష్యత్ కొరకు మంచిగా చదువుకోవాలని, సెల్ ఫోన్ల కు, మద్యానికి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జర్తా వెంకటరమణారెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి, ఆదిలక్ష్మి , జనసేన నాయకులు జయరామ్, బాలయోగి, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ రాజేంద్ర స్వామి, అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.









# పేదలకు రేషన్ పంపిణీ చేసిన ఐఎఫ్‌సి ఫౌండేషన్





**కందుకూరు, జనవరి 4 (నవభూమి)** కందుకూరులో కుల, మతాలకతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ వస్తున్న నిరుపేదలు అయిన వితంతవులకు, వృద్ధులకు ఇంటికి సరిపడ నెలవారి నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో విజయ భాస్కర్ డిప్యూటీ తహసీల్దార్ (గుడ్లూరు) చేతుల మీదుగా 15 మందికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలుపుతూ,ప్రతి ఒక్కరు పేదవారికోసం సామాజిక బాధ్యతగా తోచినంత సహాయం అందిస్తే మరింత మందికి సహాయం అందించే దిశగా ఫౌండేషన్ అడుగులు వేస్తుంది అని ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టి.ప్రసాద్ డిప్యూటీ తహసీల్దార్, వి.హరిబాబు విఆర్ఓ (ఉలవపాడు) మరియు సంస్థ అధ్యక్షుడు సాజిద్, ట్రజరర్ హాఫీజ్, టౌన్ ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షమ్ షుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బంటుమిల్లి మండలం నారాయణపురం గ్రామం నుంచి శబరిమల యాత్ర

**దెందులూరు–నవభూమి:** బంటుమిల్లి మండలం నారాయణపురం గ్రామం నుంచి శబరిమల యాత్ర కు అయ్యప్ప స్వాములను డిసెంబర్ 28 వ తారీకు తీసుకువెళ్లి క్షేమంగా తీసుకువచ్చిన ప్రజా సేవకుడు డ్రైవర్ డి పి ఆర్ ధరణికోట పోతురాజుని శాలువాతో పూలతో సన్మానం చేసి గురు స్వామి. ఈ సందర్భంగా గురు స్వాములు మాట్లాడుతూ 27 సంవత్సరాల చరిత్రలో ఎన్నడూ ఎప్పుడు లేని విధంగా టైం టు టైం దర్శనాలు అందించి ఒక టూరు కూడా మిస్ అవ్వకుండా దేవుళ్ళ దర్శనాలు అందించి వాళ్ల గమ్యానికి క్షేమంగా తీసుకువచ్చిన ప్రజా సేవకుడు డ్రైవర్ డిపిఆర్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో వెంకట నాగేశ్వరావు గురు స్వామి మధు గురుస్వామి భాను చందర్ స్వామి లక్ష్మణ స్వామి రామారావు స్వామి కుమార్ స్వామి మదన్ నాగేంద్ర స్వామి బస్సు మైన స్ శ్రీరామ్ గారు 40 మంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు గురు స్వామి మాట్లాడుతూ ఇలాంటి మంచి మనసున్న మంచి డ్రైవర్ ధరణికోట పోతురాజును ఎన్నుకున్నందుకు మచిలీపట్నం %ఎ.నా% ట్రావెల్స్ బస్సు ఓనర్ అవినాష్ కి కాంట్రా నాగేశ్వరావు కి అభినందనలు తెలియజేశారు



# అన్నా క్యాంటీన్‌కు స్థల పరిశీలన



**మాడుగుల జనవరి 4 నవభూమి** : నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడానికి రంగం సిద్ధమైంది.గ్రామం లోని శనివారం తహసిల్దార్ కె.రమాదేవి , ఎంపిడిఓ కె.అప్పారావు ఆధ్వర్యం లో ఎమ్మెల్యే బండారు సత్య నారాయణ మూర్తి తో కలిసి స్థానిక దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం పరిధిలో పాత వెలుగు కార్యాలయం స్థలాన్ని అన్నా క్యాంటీన్ ఏర్పాటు కు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ఈ స్థలం బస్టాండ్ కు దగ్గర ఉందని , ఈ స్థలం అన్నా క్యాంటీన్ ఏర్పాటు కు అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇక్కడ అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తే స్థానికం గా ఉన్న పేద వారితో పాటు ఇతర గ్రామాల నుంచి బ్యాంక్ తదితర అవసరాల కోసం వచ్చేవారికి కూడా అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఎడ్ల కళావతి , మాజీ ఎంపీపీ పుప్పాల అప్పల రాజు,టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులాల జాబితా ప్రచురణ



**దెందులూరు . జనవరి 3** దెందులూరు గ్రామపంచాయతీ పరిధిలో మూడు సచివాలయాలకు సంబంధించి షెడ్యూల్డ్ కులాల జాబితా ప్రచురించడం జరిగిందని దెందులూరు గ్రామ పంచాయితీ కార్యదర్శి అనూష అన్నారు. శనివారం గ్రామ సచివాలయంలో ఆమె మాట్లాడుతూ జాబితాలను మూడు సచివాలయాల వద్ద నోటీసు బోర్డులో పెట్టామన్నారు. ప్రతి ఒక్కరికి తెలిసేందుకు మైక్ టామ్ ద్వారా ప్రచారం చేయించామన్నారు ఎస్సీ కులస్తులు జాబితాలను సచివాలయాలకు వెళ్లి ఈనెల ఏడో తేదీ లోపు చూసుకోవాలని కార్యదర్శి కోరారు. టామ్ టామ్ ప్రచారకుడు ఎస్సీ బీసీ ఐక్యవేదిక ప్రచార కార్యదర్శి. మద్దాభూషణం దెందులూరు గ్రామంలో మైక్ సెట్ ద్వారా ప్రచారం

# దుర్గాదేవి ఆలయ అభివృద్ధికి 25 వేలు విరాళంగా అందజేసిన న్యాయవాదులు

**మాడుగుల జనవరి 4 నవభూమి** : మండల కేంద్రం మాడుగుల లో వేంచేసియున్న శ్రీ దుర్గా దేవి ఆలయ అభివృద్ధి కి ప్రముఖ న్యాయవాదులు 25 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది శ్రీనాథు ప్రసాద్ రావు , ఆయన కుమారుడు ప్రమోద్ ఇద్దరు కలిపి అమ్మవారి ఆలయం అభివృద్ధికి 25 వేల రూపాయలను విరాళంగా కమిటీ ప్రతినిధులు ఈ.ఐ.ఎన్.వి ప్రసాద్ , ఎస్వీ కొండల రావు కు అందజేశారు.ఈ సందర్భంగా వారు దాతలను అభినందించారు.ఈ కార్యక్రమం ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఏలూరు జిల్లా కోర్టు సెంటర్లో ఫుడ్ ఇంజనీర్ హెూటల్ ప్రత్యేక ఆఫర్లతో రెడీ

## ప్రత్యేక ఆఫర్లు సంప్రదాయ వంటకాలు. చైనీస్‌తో పాటు అన్ని రకాల ఐటమ్స్ అన్ని వేళల్లో సిద్ధం ఫుడ్ ఇంజనీర్ హెూటల్ అధినేత ఉర్ల శ్రీనివాసరావు వెల్లడి







**దెందులూరు జనవరి 4 నవభూమి** మారుతున్న కాలానికి అనుగుణంగా నాణ్యమైన మంచి పౌష్ఠహారాన్ని వంటలతో ప్రత్యేక ఆఫర్లతో అన్ని రకాల ఐటమ్స్ తో ఏలూరులోని జిల్లా కోర్టు సెంటర్ సమీపంలో ఫుడ్ ఇంజనీర్ హెూటల్ సిద్ధంగా ఉందని ఫుడ్ ఇంజనీర్ హెూటర్ అధినేత ఊర్ల శ్రీనివాసరావు అన్నారు. నూతన సంవత్సరం సంక్రాంతి సందర్భంగా అన్ని రకాల బిర్యానీలతోపాటు రకరకాల ప్రత్యేక ఆపర్లతో వంటకాలు చైనిస్ ఫుడ్. చికెన్ మటన్. చేప. తో పాటు అన్ని రకాల భోజన ప్రియులను యువతను ఆకట్టుకునే విధంగా వారి ఆలోచన విధానానికి అనుగుణంగా అన్ని రకాల ఫుడ్ ఐటమ్స్ ఫుడ్ ఇంజనీర్ హెూటల్లో సిద్ధంగా ఉన్నాయని ప్రత్యేక ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాసరావు కోరారు

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ప్రారంభోత్సవం

**బాపట్ల – నవభూమి :** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ఏస్ ఏం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంఈఓలు నిరంజన్,ప్రసాద్ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంఈఓ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఆవశ్యకత పౌష్టికాహార విలువలు వాటి ప్రాధాన్యత గురించి వివరించారు. విద్యార్థినుల అభివృద్ధికి పౌష్టికాహారం ఎంతో ఉపయోగకరమన్నారు.కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం వలన పేద,మధ్యతరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైనదని పేర్కొన్నారు. డాక్టర్ పిసి సాయిబాబు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం ఆవశ్యకత పేద విద్యార్థులకు ఉపయోగాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.దుర్గాప్రసాద్ ప్రధానోపాధ్యాయులు పి.రమాదేవి,సతీష్,టీచింగ్, నాన్ టీచింగ్,విద్యార్థినిలు పాల్గొన్నారు.

